
అర్థవీడు మండలం మొహిద్దీన్‌పురంలో కేక్ కట్ చేస్తున్న కేపీ నాగార్జునరెడ్డి


పొదిలిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు


మార్కాపురం: అన్నదానంలో పాల్గొన్న అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి


కంభం ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

హామీలన్నీ అమలు చేసిన నేత వైఎస్ జగన్

- ఒంగోలు పార్లమెంటు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి
- జగన్ పుట్టిన రోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అన్నా
- మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- హాజరైన మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి
- పండగలా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు
- అన్నదానం చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు
- హామీలు నెరవేర్చే వరకూ ప్రజల పక్షాన పోరాటం

కంభం: ఇచ్చిన హామీలు నూటికి నూరు శాతం అమలు చేసిన నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక కందులాపురం కూడలిలోని వైఎస్సార్ విగ్రహం సమీపంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నాగార్జున రెడ్డి ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. అనంతరం కంభం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ వారికి అండగా నిలిచారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చేసిందన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో కంభం, అర్థవీడు ఎంపీపీలు చేగిరెడ్డి తులశమ్మ, మేడూరి వెంకట్రావు, కొమరోలు జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, మండల కన్వీనర్లు గొంగటి చెన్నారెడ్డి, సీఆర్‌ఐ మురళి, కొండా రఘునాథరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, సర్పంచులు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), రసూల్, మహబూబ్‌పీరా, మద్దు శ్రీనివాస్, ఎంపీటీసీలు ఆసియా, రఫీ, ఆనంద్, రామ్మూర్తి, సయ్యద్ సలీం, ఖాసింబి, ఉపసర్పంచ్ సయ్యద్ ఖాసిం, నాయకులు సబ్బసాని సాంబశివారెడ్డి, హుస్సేన్‌బాష, చెన్నక్రిష్ణారెడ్డి, ఆరీఫ్, రమణారెడ్డి, సుందరరావు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జననేత పుట్టినరోజు వేడుకలు

బేస్తవారిపేట: స్థానిక బస్టాండ్ ఆవరణలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా శనివారం భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పీ ఈశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు డీ ఖాజామీయా, గుంటి స్వప్న, మాజీ ఎంపీపీ పీ వెంకటరాజు, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి, బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కార్యదర్శి టీవీఎస్‌పీ శర్మ, సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ సురేష్, నాయకులు ఆవుల శ్రీధర్‌రెడ్డి, వెన్నా భాస్కర్‌రెడ్డి, బాలరంగయ్య, షేక్ బాషా, చిట్టె మల్లిఖార్జున, ఆవుల కోటారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

అర్థవీడు: మండలంలోని మొహిద్దీన్‌పురం గ్రామంలో సర్పంచ్ కందుల రామక్రిష్ణారెడ్డి, కొండశివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి హాజరై నాయకులతో కలసి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్రావు, వైస్ ఎంపీపీ చందా సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ రవికుమార్, కొండా శివశంకర్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

గిద్దలూరు రూరల్: వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని సబ్‌రిజిస్టర్ కార్యాలయం సమీపంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. మండలంలోని ఉయ్యాలవాడ, కె.ఎస్.పల్లె గ్రామాల్లో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మానం వెంకటరెడ్డి, పి.శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు డా.భూమా నరసింహారెడ్డి, వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, పూలి రామక్రిష్ణారెడ్డి, ఓబులరావు, గర్రె చిరంజీవి, కౌన్సిలర్ మానం బాలిరెడ్డి, క్రిష్ణారెడ్డి, స్వామిరంగారెడ్డి, పగడాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న పుట్టిన రోజు వేడుకలు

కొమరోలు: మండల కేంద్రమైన కొమరోలులో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కొమరోలులోని రాజన్న భోజనశాలలో ఎంపీపీ కామూరి అమూల్య వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటం ముందు భారీ కేక్ ఏర్పాటు చేసి కట్ చేశారు. కార్యక్రమంలో తాటిచెర్ల ఎంపీటీసీ కామూరి శ్రీనివాసరెడ్డి, బాదినేనిపల్లె గ్రామసర్పంచ్ ముత్తుముల జయరామిరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, వాసుదేవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొమరోలులోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు.

జన హృదయ నేత మాజీ సీఎం జగన్

మార్కాపురం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనసుల్లో ఉన్నారని ఆ పార్టీ మార్కాపురం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణాల్లో శనివారం పండుగలా కార్యక్రమాలు చేశారు. పేదలకు అన్నదానంతో పాటు బీదలకు వస్త్రదానం చేశారు. మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల్లో వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మార్కాపురం పట్టణంలోని పాత బస్టాండు, తూర్పు వీధిల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. తూర్పు వీధిలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు జగన్ మోహన్‌రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జమిలి ఎన్నికల్లో కచ్చితంగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. పేద ప్రజలకు మేలు చేకూరాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు షెక్షావలి, సిరాజ్, బుశ్శెటి నాగేశ్వరరావు, కొత్త కృష్ణ, హర్షిత, అమీరుల్లాఖాన్, మారంరెడ్డి లత రామకృష్ణారెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, జెడ్పీటిసి నారు బాపన్‌రెడ్డి, లయోల చెంచిరెడ్డి, మండల పార్టీ కన్వీనరు సత్యనారాయణ, గుంటక వెంకటరెడ్డి, వనజాక్షి చెన్నారెడ్డి, టీవీ కాశయ్య, వరప్రసాద్, నాగసుధీర్, వార్డు ఇన్‌చార్జిలు రంగయ్య, చాగంటి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్, డీవీఆర్, కరీంబాషా, బూదాల గురవయ్య, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, పంబి వెంకటరెడ్డి, గౌస్ మొహిద్దీన్, తుమ్మా వెంకటరెడ్డి పట్టణ మహిళ అధ్యక్షురాలు కె.దుర్గా, రోజ్ లిడియా, పోరుమామిళ్ల విజయలక్ష్మి, చెన్నలక్ష్మి, వేములకోట నాయకులు జంకె వెంకట నారాయణరెడ్డి, గురవయ్య పాల్గొన్నారు.

పొదిలి రూరల్: అధికారంలోకి రావడం కోసం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంటు సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు అన్నారు. శనివారం పొదిలి మేజర్ పంచాయతీతో పాటు జువ్వలేరు, మాదాలవారిపాలెం, అన్నవరం, రామాపురంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పొదిలి పెద్ద బస్టాండ్ సెంటరులోని దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జగన్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఆ తర్వాత ప్రజలకు, పారిశుధ్య కార్మికులకు అన్నదానం చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో పాటు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆ తర్వాత వారు విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడం కోసం కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే వెంటనే అన్ని పనులు చేస్తామని మోసం చేసిందన్నరు. అధికారంలోకి వచ్చి 6 నెలలు దాటినా ఇప్పటి వరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా నాయకులు గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, నూర్జహాన్‌బేగం, కె.నరసింహారావు, సాయిరాజేశ్వరరావు, వై. వెంకటేశ్వరరావు, పులిగొర్ల శ్రీనివాసరావు, గౌసియాబేగం, కె.బ్రహ్మరెడ్డి, సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఫిరోజ్, ఈశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కొండలు, వరలక్ష్మమ్మ ఉన్నారు.

కొనకనమిట్ల: వైఎస్సార్ సీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఊరూరా ఘనంగా నిర్వహించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో నిలిచిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి కొనియాడారు. చినారికట్లలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ ఏలూరి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని జగనన్నకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. నాగంపల్లిలో యూత్ నాయకులు సైకం రమణారెడ్డి, ఎంపీటీసీ కోండ్రు వెంకటేశ్వర్లు, కె.బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, పార్టీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో రాయవరంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. వేములకోటలో జంకె వెంకట నారాయణరెడ్డి, సర్పంచ్ గురవయ్య, ఎంపీటీసీ వీరయ్య, మాజీ ఎంపీటీసీలు ఆవులయ్య, చాగంటి నారాయణరెడ్డి, ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

తర్లుపాడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ భూలక్ష్మితో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మండలంలోని అన్నీ పంచాయతీల్లో సర్పంచ్‌లు, గ్రామపార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించి కేక్ కట్ చేశారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. మహిళలకు దుస్తులు అందించారు.

మార్కాపురం టౌన్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి శనివారం తన నివాసంలో ఏపీఐఐసీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి, అన్నా రాంబాబులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు సాంబశివారెడ్డి, పత్తి రవిచంద్ర, తుమ్మా వెంకటరెడ్డి, పంబి వెంకటరెడ్డి, రాజారెడ్డి, నాయక్, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


పొదిలిలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న అన్నా రాంబాబు


మార్కాపురం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న అన్నా రాంబాబు, జంకె, నాయకులు


క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు జంకె, అన్నా


వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పెదారికట్ల యూత్


చినారికట్లలో కేక్ కట్ చేస్తున్న ఉడుముల, నాయకులు


బేస్తవారిపేటలో భారీ కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, నాయకులు


రాయవరంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు


తర్లుపాడులో కేక్ కట్ చేస్తున్న మురారి, ఎంపీపీ, సర్పంచ్‌లు


కొమరోలులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కామూరి అమూల్య


గిద్దలూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

సంక్షిప్తంగా

విద్యుత్ స్తంభాలను సరిచేసిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..


కొమరోలు : విద్యుత్ స్తంభాలను సరి చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

కొమరోలు: పొలాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవడంతో భయ భ్రాంతులకు ప్రజలు గురవుతున్న విషయాన్ని 'ఒరిగిన విద్యుత్ స్తంభాలు' అనే పేరుతో శనివారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కొమరోలు మండల విద్యుత్‌శాఖ ఏఈ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో గోపాలునిపల్లె నుంచి బాదినేనిపల్లె గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న 5 విద్యుత్ స్తంభాలను సరిచేసి నిలబెట్టారు. దీంతో సంబంధిత రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం


సాయి బాలాజీలో విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పిస్తున్న రవి

మార్కాపురం టౌన్: పట్టణంలోని సాయిబాలాజీ, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాలాజీ స్కూల్లో యోగా గురువు రవి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగేందుకు యోగ అనేది అద్భుతమైన సాధనమన్నారు. శ్వాస మీద ధ్యాస ఎలా నియంత్రించాలనే అంశాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులచే యోగా చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ పి.ప్రకాశరావు మాట్లాడుతూ రోజూ విద్యార్థులు యోగా అలవాటుగా చేసుకోవాలని వివరించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులకు వారం రోజుల్లో నోటీసులివ్వండి


ఆక్రమణలు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

కంభం: పట్టణంలో ఆక్రమణలను గుర్తించి వారికి వారం రోజుల్లో నోటీసులు ఇవ్వాలని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ అధికారులకు సూచించారు. రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ అధికారులతో కలసి శనివారం పట్టణంలోని ప్రధాన కూడళ్లను సబ్ కలెక్టర్ పరిశీలించారు. వైజంక్షన్ నుంచి కంభం బస్టాండు వరకు రోడ్డుకు ఇరువైపులా ఆర్ అండ్‌బీ స్థలాన్ని గుర్తించి ఆక్రమణదారులకు వారం రోజుల లోపు నోటీసులు ఇవ్వాలని సూచించారు. అదే విధంగా పట్టణంలో ఆక్రమణలు జరిగిన ప్రాంతాలను గుర్తించి వారికి నోటీసులు ఇచ్చి ఆక్రమణదారులు వెనక్కు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీ కిరణ్, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి

గిద్దలూరు రూరల్: విద్యుత్ చార్జీలు తగ్గించి స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సీపీఎం నాయకుడు టి.ఆవులయ్య అన్నారు. విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల రద్దు విషయమై సీపీఎం నాయకులు శనివారం పట్టణంలోని కుమ్మరాంకట్ట సెంటర్ వద్ద కరెంట్ బిల్లులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం సామాన్య ప్రజలను ఆర్థికంగా ఇబ్బందికి గురిచేస్తోందన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ఇప్పుడు ఇష్టారీతిగా పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నరసింహులు, మూర్తి, పూర్ణ, లక్ష్మీనారాయణ, ఆబెల్, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న సీపీఎం నాయకులు

పేదలకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

బేస్తవారిపేట: స్థానిక అంబేడ్కర్ కాలనీలో క్రీస్తు సంఘం చర్చిలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు క్రిస్మస్ సందర్భంగా నూతన దుస్తులు పంపిణీ శనివారం నిర్వహించారు. వేశపోగు భరణి, కవలకుంట్ల ఇస్సక్ ఆధ్వర్యంలో దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో పాస్టర్‌లు అనిల్, కే మల్లయ్య, చిన్న కాశన్న, డేవిడ్, మోషే, రాజయ్య, తిమోతి, నానిలు పాల్గొన్నారు.

జగన్ జన్మదిన వేడుకలు చేస్తుంటే కరెంట్ కట్

- తగ్గేదేలేదన్న అభిమానులు


కంభం కాప వీధిలో ట్రాక్టర్, మొబైల్ లైట్ల వెలుగులో భారీ కేక్ కోస్తున్న అభిమానులు

కంభం: తమ అభిమాన నేత జన్మదిన వేడుకలను అడ్డుకునేందుకు ఎన్ని విధాలుగా అడ్డంకులు సృష్టించినా తగ్గేదే లేదంటున్నారు పట్టణంలోని కాపవీధి ప్రజలు. కంభం పంచాయతీ పరిధిలోని కాపవీధిలో శనివారం రాత్రి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు స్థానిక నాయకులు శివరామిరెడ్డి, పాపా తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో 53 కేజీల భారీ కేక్‌ను తయారు చేయించి కేక్ ను ట్రాక్టర్‌లో తీసుకొచ్చి వేడుకలకు సిద్ధమయ్యారు. అదే సమయంలో పట్టణం మొత్తం కరెంటు ఉన్నా కాపవీధిలో, పరిసరాల్లో కరెంటు నిలిపివేశారు. విద్యుత్ సిబ్బందికి ఫోన్ చేస్తే లైన్ రిపేరి ఉంది పది నిమిషాల్లో వస్తుందని చెబుతూ కాలయాపన చేస్తూ కరెంటు ఇవ్వలేదు. దీంతో అక్కడే ఉన్న ఒక ట్రాక్టర్‌ను తీసుకొచ్చి దానిలైటింగ్ వేసి, మొబైల్ లైట్లు పెట్టుకొని భారీ కేక్ కట్ చేసి జై జగన్ అంటూ నినాదాలు చేశారు. కేక్ కట్ చేసిన కొంత సేపటికే కరెంట్ రావడం చూస్తుంటే ఉద్దేశ పూర్వకంగానే కరెంటు తొలగించారని స్థానికులు చెబుతున్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన తామంతా వైఎస్ జగన్ అభిమానులమని స్థానికులు చెబుతున్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి


మాట్లాడుతున్న మంత్రి బాలవీరాంజనేయ స్వామి

పొదిలి: భూమికి సంబంధించిన సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. సదస్సులో మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు సంబంధించి వచ్చే అర్జీల్లో 70 శాతం మేర భూమికి సంబంధించిన సమస్యలవే ఉంటున్నాయన్నారు. అవసరమైతే సదస్సులను మరికొన్ని రోజులు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో కనిగిరి ఆర్‌డీఓ కేశవర్ధన్ రెడ్డి, తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

గిద్దలూరు రూరల్: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ కె.సురేష్ అన్నారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వైఎస్సార్ సెంటర్‌లో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో ఎస్సై ఇమ్మానియేల్, సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారాతో ఉన్న వ్యక్తి అరెస్ట్

గిద్దలూరు రూరల్: మండలంలోని ఓబులాపురం తాండా గ్రామ సమీపంలో అనధికారికంగా నాటుసారా కలిగి ఉన్న వ్యక్తిని స్థానిక ఎక్సైజ్ సీఐ జయరావు శనివారం అరెస్ట్ చేశారు. గ్రామ శివారు ప్రాంతంలో నాటుసారా విక్రయించేందుకు సారా తయారుచేస్తున్నాడని సమాచారం అందడంతో సీఐ జయరావు తన సిబ్బందితో వెళ్లి నాటుసారా కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతడి వద్ద ఉన్న 5 లీటరు నాటుసారాను స్వాధీనం చేసుకుని 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు.

చట్టాలపై అవగాహన ఉండాలి


సదస్సులో మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఓంకార్‌బాబు


కేజీబీవీలో భోజనాన్ని తనిఖీ చేస్తున్న న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఓంకార్‌బాబు

- గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి

బేస్తవారిపేట: మహిళలు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ ఓంకార్ బాబు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశహాలులో జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. చట్టం గురించి తెలుసుకున్నప్పుడే సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడవచ్చునన్నారు. ఏ సమస్య వచ్చిన గిద్దలూరు వచ్చి మండల న్యాయ సేవాధికార సంస్థలో అర్జీ ఇస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, ఎంపీడీఓ ఏ రంగనాయకులు, సీనియర్ అడ్వకేట్‌లు ఎం అజరాంబి, సీహెచ్ పోలయ్య, ఏఎస్సై పీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కేజీబీవీ, జెడ్పీ హైస్కూల్ విజిట్..

స్థానిక కస్తూరిబా గురుకుల పాఠశాల, జెడ్పీ బాలికల హైస్కూల్‌ను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ ఓంకార్‌బాబు తనిఖీ చేశారు. భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. వసతులు ఎలా ఉన్నాయి, భోజనం ప్రతిరోజు రుచికరంగా పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జెడ్పీ హైస్కూల్‌లో వంటగదిలో, తరగతి గదుల్లో వెలుతురు బాగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎం కర్నాటి తిరుపతిరెడ్డికి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ సత్యవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


కేక్ కట్ చేస్తున్న వెన్న హనుమారెడ్డి

మార్కాపురం: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఇందిర ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఏపీ పొల్యూషన్ బోర్డు మాజీ సభ్యుడు, కళాశాల చైర్మన్ వెన్న హనుమారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 3 రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఎదురు చూస్తున్న క్రిస్మస్ పర్వదినం వస్తుందని, కరుణామయుడు, దయామయుడు ఏసు బోధనలు అనుసరణీయమన్నారు. పాస్టర్ ఆంద్రూస్ దైవ సందేశం అందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజశేఖర్‌రెడ్డి, హెచ్‌ఓడీలు సురేంద్రారెడ్డి, గంగరాజు, మల్లేష్, సత్యవాణి, ఎస్‌కే నసీమా పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేశారు. స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కౌన్సిలర్ కొండయ్య, రిటైర్డు సీడీపీఓ రమీజా బేగం, ఝాన్సీపాల్, డాక్టర్ బాషా పాల్గొన్నారు. విద్యార్థులకు స్వీట్లు అందించారు.